# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 26 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 261 | పేజీలు 06 | వెల : 6/-


# రైతులు బ్యాంకు అప్పులు కట్టొద్దు

- ఎవరైనా ఒత్తిడి చేస్తే బీఆర్ఎస్ నేతలకు చెప్పండి
- ప్రభుత్వం బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలివ్వాలి ఎమ్మెల్యే టీ. హరీశ్‌రావు డిమాండ్
- రైతులకు మేలు జరిగితే.. కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం
- దేవుడి లాంటి కేసీఆర్‌ను ఓడగొట్టుకున్నాం..
- 100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య :





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులు ఎవరూ బ్యాంకుల అప్పులు చెల్లించొద్దని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు అన్నారు. ఎవరైనా బ్యాంకర్లు అప్పులు కట్టమని ఒత్తిడి చేస్తే స్థానిక బీఆర్ఎస్ నేతలకు చెప్పాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీరు లేక పంటలు ఎండిపోయి రైతులు దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నారనీ, ఇలాంటి సమయంలో అప్పులు కట్టాలని బ్యాంకర్లు వత్తిడి చేయడం భావ్యం కాదన్నారు. సోమవారం నాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి రాజకీయాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు. వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలం లక్ష్మీబాయి తండాలో ఆదివారం క్షేత్ర స్థాయి పర్యటన చేశామనీ, ఒక్కో రైతు నాలుగైదు బోర్లు వేశామని చెప్పారనీ, తాగునీరు కూడా సక్రమంగా రావట్లేదని ఫిర్యాదులు చేశారన్నారు. రాష్ట్రంలో 180 రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే, రాష్ట్ర ప్రభుత్వం కనీసం క్షేత్రస్థాయికి అధికారుల బృందాన్ని కూడా పంపలేదని ఆరోపించారు. అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండలంలో గ్రామీణ వికాస్ బ్యాంకు అధికారులు అనేక గ్రామాల్లో అప్పులు కట్టాలని రైతులకు నోటీసులు ఇస్తున్నారనీ, సీఎం రేవంత్‌రెడ్డి ఏం చెప్పారో తమకు సంబంధం లేదనీ, రుణాలు కట్టాల్సిందేనని బ్యాంకు అధికారులు గ్రామాల మీద పడుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలప్పుడు ఏం చెప్పారు%"%ఇప్పుడు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్‌పార్టీకి లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి పార్టీ గేట్లు తెరవడంపై ఉన్న శ్రద్ధ, ప్రాజెక్టుల గేట్లు తెరవడం మీద లేదని ఆరోపించారు. వరుసగా మూడు రోజులు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ శ్రేణులు పంటపొలాలకు వెళ్లి పరిస్థితుల్ని సమీక్షించి, నివేదికల్ని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపాలని తమ అధినేత కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం తక్షణం ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన అన్ని వేదికలపైనా పోరాడతామన్నారు. పంటనష్టం వివరాలు సేకరించి, రైతులకు ఆర్థిక సహకారం అందించాలనీ, దీనికి ఎలక్షన్ కోడ్ అడ్డు కాకూడదని అన్నారు. యాసంగి వడ్లకు రూ.500 బోనస్ ధర ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తే కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు.

### రైతులకు మేలు జరిగితే.. కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం

రాష్ట్రంలోని రైతాంగానికి రైతుబంధు ఇచ్చి మేలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుబంధు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే కాంగ్రెస్ పార్టీ మిగతా 7లో..

## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..



- మరో ఐదురోజులు ఇదే పరిస్థితి..!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటాయి. రాత్రి పూట 26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. సోమవారం మధ్యాహ్నం వరకు నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 41.1, డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోద్కెంది. ఆ తర్వాత నిజామాబాద్ మోర్తాడ్‌లో 41 డిగ్రీలు,

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. కాగా, బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. ఆ పార్టీ పెద్దల వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కు ముందు కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ గెలిచారు. బీఆర్ఎస్ నుంచి చంటి క్రాంతి కిరణ్ రెండో స్థానంలో నిలువగా బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# హోలీ వేడుకల్లో విషాదం



- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరుగురు మృతి
- చావులోనూ వీడని స్నేహబంధం
- నందపల్లిలో పెద్ద చెరువులో పడి మరో ఇద్దరుయువకులు
- వార్ధా నదిలో స్నానానికి వెళ్లి నలుగురు స్నేహితులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హోలీ పండుగ ఆ కుటుంబాల్లో సంతోషం.. సరదా.. రంగుల జీవితాలను మాజం చేసింది. ఉదయం నుంచి స్నేహితులంతా కలిసి రంగుల చల్లుకుని కేరింతలు కొడుతూ సంతోషంగా గడిపిన వారు.. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే విగతజీవివులుగా మారారు. స్నానానికెళ్లి నీటిలో మునిగి ఆరుగురు ప్రాణం కోల్పోయారు. దాంతో ఆ కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కౌటాల మండలంలో నలుగురు, దండేపల్లి మండలంలో ఒకరు ప్రాణం కోల్పోయారు. కౌటాలలో హోలీ వేడుకల్లో కేరింతలు కొట్టి సరదా కోసం తాటిపెల్లి వార్ధా నదిలో ఈతకు వెళ్లి నలుగురు యువకులు చనిపోయారు. నదీమాబాద్‌కు చెందిన పనాస కమలాకర్, ఉప్పుల సంతోష్, ఎలుములె ప్రవీణ్, ఆలం సాయి, నవీన్, సంతోష్ మొత్తం ఆరుగురు మిత్రులు రంగులు చల్లుకుని హోలీ ఆడారు. ఆ తర్వాత స్నానం చేసేందుకు మండలంలోని తాటిపెల్లి గ్రామ సమీపంలో ఉన్న వార్ధా నదికి వెళ్లారు. అక్కడికి వెళ్లగానే నవీన్‌కు ఇంటి నుంచి ఫోన్ రావడంతో మళ్లీ వస్తానని కౌటాలకు వచ్చాడు. మిగతా ఐదుగురిలో పనాస కమలాకర్(23) ఉప్పుల సంతోష్(22), ఎలుములె ప్రవీన్(23), ఆలం సాయి(20) నీటిలోకి దిగారు. సంతోష్ బయట వస్తువులు, బట్టల వద్ద కాపలాగా ఉన్నాడు. నీటిలో ఒకరు మునిగిపోతుండగా మరొకరు.. ఇలా ఒకరి తర్వాత ఒకరు నలుగురూ మునిగిపోయారు. అది గమనించి బయట ఉన్న సంతోష్ కాపాడండి అంటూ అరుస్తుండగానే నలుగురూ నీటిలో మునిగిపోయారు. దాంతో సంతోష్ పరుగుపరుగున వెళ్లి కొంతమందిని తీసుకొచ్చాడు. ఈత వచ్చిన వారు నీటిలో దిగి గాలించినా ఫలితం లేకపోయింది. ఎలుములె ప్రవీణ్‌కు వివాహమై ఏడాది కుమారుడు, భార్య ఉన్నారు. ఉప్పుల సంతోష్ స్థానిక రైస్‌మిల్లులో ఆపరేటర్‌గా, పనాస కమలాకర్ డ్రైవర్‌గా, ఆలం సాయి ఇటీవల డిగ్రీ పూర్తిచేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. సీఐ సాదిక్‌పాషా వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాడు. తాటిపెల్లి గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లను తీసుకొచ్చి గాలించారు. ఈతగాళ్లు నాటుపడవ సాయంతో నీటిలోకి వెళ్లి నలుగురి మృతదేహాల మిగతా 7లో..

# మాదిగల సంక్షేమం నా బాధ్యత..



- ఎస్‌సి వర్గీకరణపై చిత్తశుద్ధితో ఉన్నాం
- కావాల్సిన సహకారం అందిస్తాం
- ఇటీవలి నామినేటేడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయం పాటించాం :
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్రం పరిధిలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో, నిబద్ధతతో ముం దుకు సాగుతుందని, దానికి కావాల్సిన సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఏఐసిసి సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రటరీ డా. చారకొండ వెంకటేష్‌లు సిఎం రేవంత్‌రెడ్డితో సోమవారం భేటీ అయ్యారు. వీరు గంటపాటు సిఎం తో పలు అంశాలపై చర్చించారు. అందులో భాగంగా వందరోజుల పరిపాలనలో ప్రభుత్వంలో నియమించిన అన్ని నియామకాలు, సామాజిక న్యాయంతో కూడుకుందని సిఎం వారితో పేర్కొన్నారు. అతి ముఖ్యంగా మాదిగల అభివృద్ధి, సంక్షేమం, వారి భవిష్యత్ తన బాధ్యత అని సిఎం వారికి హామీనిచ్చారు.

## హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఫైనల్ చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినథులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోన్కైనా, పార్టీ నిర్మాణంలోన్కైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను మిగతా 7లో..

## మనువడితో సిఎం హోలీ వేడుకలు



హోలీ వేడుకలను క్రీడాకారులు, రాజకీయ నాయకులు, సినీ పరిశ్రమకు చెందిన వారు ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సైతం హోలీ వేడుకలను తన మనువడితో కలిసి చేసుకున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో సోమవారం కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా ఈ వేడుకలను సిఎం జరుపుకున్నారు. మనువడు రియాన్స్‌తో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి సంతోషంగా ఈ సంబురాలు జరుపుకున్నారు. మనువడికి రంగు పూస్తూ ఎంతో ఆనందంగా సెలబ్రేషన్స్ చేసుకున్నారు. మనువడితో కలిసి రేవంత్ రెడ్డి సరదాగా హోలీ వేడుకల్లో పాల్గొన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 26-03-2024



## మెడికల్ బిల్లులను మంజూరు చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సుదీర్ఘకాలంగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లోనున్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను మార్చి 31వ తేదీ లోపుగా మంజూరు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అనుమతించని కారణంగా పెన్షనర్లు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్నారని అందులో కొంత భాగాన్ని మాత్రమే ప్రభుత్వం అనుమతించిందని, ఖర్చుపెట్టిన డబ్బు, నగదు చేతికి రావటానికి నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్చి 31 తేదీ లోపుగా నన్న అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ సుదర్శన్ రావు, కోశాధికారి ఈ వి ఎల్ నారాయణ, జిల్లా నాయకులు భోజరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు శాపంగా మారిన పోషక లోపం

మెదక్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లాలోని అంగన్వాడి కేంద్రంలో గల పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని పరిహరించే పరిస్థితులు కనిపించడం లేదు దీంతో హాయిగా ఆరోగ్యంగా ఆడుతూ పాడుతూ సాగాల్సిన బాల్యం బక చిక్కిపోతుంది చిన్నారులు వయసుకు తగిన ఎత్తు బరువు ఉండడం లేదు ఫర్ సంక్షేమానికి ప్రభుత్వాలు ఎన్ని పథకాలు అమలు చేసిన ఫలితాలు మాత్రం అంతగా రావడం లేదు ఇటీవల నిర్వహించిన సర్వేలో చిన్నారులు పౌష్టికాహార సమస్య ఎక్కువగా ఉన్న జిల్లాలో మెతుకు సీమ ఉండడం గమనహారణం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నర్సాపూర్ అల్లాదుర్గం రామంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉన్నాయి వీటి పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఏడేళ్లలోపు చిన్నారులకు పూర్వా ప్రాథమిక విద్యుత్ తో పాటు గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు అంగన్వాడి కేంద్రాల్లో నమోదైన చిన్నారుల ప్రగతిని నెలకోసారి పరిశీలిస్తారు గతంతో పోలిస్తే కేంద్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు అందిస్తున్న ప్రత్యేక పోషిక ఆహారం కారణంగా లోపం ఉన్న విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నట్లు అధికారులు చెబుతున్న వాస్తవ పరిస్థితి మరోలా ఉంది గర్భం దాల్చిన మూడు నెలల నుంచి గర్భణీలు పోషకాహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు ఆ మేరకు వారికి అది లభ్యం కాకపోవడంతో శిశువులకు ఆరు నెలల పాటు తల్లిపాలు సరైన మోతాదులో లభించడం లేదు దీంతో పాటు పరిసరాల ప్రభావం తదితర కారణాల వల్ల



ఎక్కువమంది చిన్నారులు అనేక సమస్యలకు లోనవుతున్నారు పౌష్టికాహార లోపం నివారణకు ఐసిడిఎస్ అధికారులు వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్న ఆశించిన ఫలితాలు రావడం లేదు .బాలామృతం. మూడేళ్లలోపు చిన్నారులకు బాలామృతం అందిస్తున్నారు దీంతోపాటు నెలకు పాదారు గుడ్లు మూడు ఆరు ఏళ్లలోపు చిన్నారులకు భోజనం స్నాక్స్ పాలు రోజుకు ఒకటి చొప్పున నెల 30 గుడ్లు ఇస్తున్నారు మరోవైపు కేంద్రాలకు సరఫరా అయ్యే గుడ్డు పరిమాణం చాలా తక్కువ ఉంటుంది సకాలంలో పప్పు పాలసరపర జరగడం లేదు దీంతో పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టలేని పరిస్థితి నెలకొన్నాయి ఫలితంగా చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు ఉ ండటం లేదు పోషక ఆహారం లోపం ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాం బాలామృతం గుడ్లు అందిస్తున్నాం వారిలో మార్పు రాకపోతే వైద్య పరీక్షలు చేయిస్తున్నామని బ్రహ్మాజీ జిల్లా సంక్షేమ అధికారిని తెలిపారు. ఈ సమస్య గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ పట్టణ ప్రాంతాల్లో పోలిస్తే గ్రామాల్లో పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉంది నిరక్షరాస్యులైన గర్భిణీలకు అవగాహన లేకపోవడం అవసరమైన పోషకాహారం తీసుకోలేని ఆర్థిక పరిస్థితుల కారణాలుగా నిలుస్తున్నాయి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోషణ పక్షోత్సవాల్లో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆరోగ్యాధికారులు, కార్యకర్తలు పౌష్టికాహారం మాకు కూరల ప్రాధాన్యంపై వివరిస్తున్నారు కానీ ప్రజలను చైతన్య పరచడం లేదు అంగన్వాడి కేంద్రాల్లో ఆకుకూరలు కాయగూరలు కనిపించడం లేదు ఇలా బాలలు చిన్నప్పటినుంచి రక్తహీనత బారిన పడుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు

## నారాయణపురం మండల కార్యదర్శిగా బండమీది కిరణ్ కుమార



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని నాపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు వీరారెడ్డి అన్న గారికి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు గారికి జిల్లా ఉ పాధ్యక్షుడు బచ్చనాగోని దేవేందర్ మండల అధ్యక్షులు సుర్వి రాజు కి ధన్యవాదాలు తెలుపుతూ ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గారిని ఖచ్చితంగా గెలిపించుకుంటాము అని పార్టీ ని ఇంకా పటిష్టమైన స్థితి లోకి తీసుకవస్తామని బండమీది కిరణ్ కుమార్ తెలిపారు

## బీసీ ఎస్సి ఎస్టీల రాజ్యాధికారం, డిఎస్పితోనే సాధ్యం..

### ముఖ్యకార్యకర్తల సమావేశం లో ప్రేమ్ మహారాజ్.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

.ఎస్టీ ఎస్సి బిసి లకు రాజ్యాధికారం రావాలంటే అది ధర్మసామాజ్ పార్టీతోనే సాధ్యమని, ఆర్మూర్ డి ఎస్ పి ఇంచార్జ్ ప్రేమ్ మహారాజ్ అన్నారు.రాష్ట్ర ధర్మసామాజ్ పార్టీ అధినేత డాక్టర్ శ్రీ విశారాధన్ మహారాజ్ ఆదేనుసారం మాక్లూర్ మండల కేంద్రములో డి ఎస్ పి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగ ప్రేమ్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ ఈ వాక్యాలు చేశారు.అలాగే పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం చేపట్టారు.అనంతరం పార్టీ నాయకులకు దిశ నిర్దేశమం చేస్తూ, పీడితప్రజల విముక్తి ప్రధాతల జయతి కారక్రమం, ఏప్రిల్ 30 వ తేదీ రాష్ట్రస్థాయి ప్లీనరి సమావేశానికి ఎస్టి, బిసి, ఎస్సి, లు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణా రాష్ట్రములో యున్న 90 % యున్న ఎస్టీయస్సిబిసి ప్రజలకు, రాజ్యాధికారం తేవడం ధర్మసామాజ్ పార్టీ లక్ష్యమని అన్నారు. కార్యక్రమములో ఈయనతోపాటు మండల డి ఎస్ పి అధ్యక్షులు రమేష్ మహారాజ్. ముఖ్యసలహాదారులు గంగషార్ మహారాజ్, ప్రేమ్, మహేష్, నర్సయ్య, శ్రీకాంత్, లక్ష్మన్, నవీన్, అరుణ్, సాయిలు, రమేష్ బాబు, సాయి, సంతు, ఆకాష్, గంగాధర్ వివిధగ్రామాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఇందూర్ హెూలీ సంబురాల్లో ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు అయోధ్యలో రామమందిర నిర్మాణం తరువాత ప్రపంచ దేశాలు మొత్తం హిందూ ధర్మం, సంప్రదాయాల వైపు చూస్తున్నాయని, మన సాంప్రదాయ పండుగ అయినా హెూలీ వసంత ఋతువులో ప్రతి సంవత్సరం హెూలీ పండుగ జరుపుకుంటాం అని, హెూలీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, హెూలీక అనే రాక్షసి సంహారం జరిగిన సందర్భంగా ఈ పండుగను జరుపుకుంటాం అని, శ్రీకృష్ణ భగవానుడు పెరిగిన మథుర, బృందావనంలో 16 రోజుల పాటు హెూలీ పండుగ ఘనంగా జరుపుకుంటారని అన్నారు. హెూలీకీ ముందు రోజు హెూలీ కామ దహనం జరుగుతుందని, ప్రజలందరూ కొత్త రంగులతో సంతోషంగా గడపాలని అన్నారు. అలాగే వాతావరణ మార్పుల వల్ల కలిగే అనారోగ్యానికి మనం సహజసిద్ధంగా చల్లుకునే పసుపు నీళ్లు, కుంకుమ నీళ్లు, మోదుగ పువ్వు నీళ్లు శరీరానికి వ్యాధినిరోధక శక్తిని ఇస్తాయి అని అన్నారు. ఈ సందర్భంగా ఇందూర్ ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా మండల, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్పొరేటర్స్, కార్యకర్తలు, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజులుగా హెూలీ సంబరాలు.



టైమ్స్ ఆఫ్ వార్త బి మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో యువకులు హెూలీ సంబరాలు రెండురోజులుగా జరుకొన్నారు. ఆనవాయితి ప్రకారం మాక్లూర్ గ్రామంలో సారగమ్మదేవత యుండటం వలన ఒకరోజు ముందుగానే హెూలీ జరుపుకొంటారు. శనివారం రాత్రి 12 గంటలకు విడిసి ఆధ్వర్యములో శాస్త్రానుసారం పండితుల చేత పూజగావించి, కామదహనం చేశారు. ఆదివారం విడిసి ఆధ్వర్యములో గ్రామపెద్దలు, యువకులు కలిసి ట్రాక్టర్ పై రంగులు కలిన బ్యారాలతో, వాడవాడల తిరుగుతూ రంగులు చల్లుకున్నారు.యువత గుండ్లు (బండరాల్లు ) లేపి బలాలను చాటుకున్నారు. సోమవారం ఉదయం నుండి యంగ్ స్టార్ యూత్ మరియు మనగల్లి యూత్ యువకులు, పిల్లలు డీజేలు ఏర్పాటు చేసుకొని పాటలకు అనుగుణంగా డాన్సులు చేస్తూ, రంగోలి రంగులు చల్లకొంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆనందంగా హెూలీ పండుగ జరుపుకొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా మరిపెడ మండల అధ్యక్షుడిగా

### సొంటి రజనీకాంత్ గౌడ్

మహబూబాబాద్: జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మానుకోట జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం బీజేపీ పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్ష నియామకాల్లో భాగంగా బీజేపీ మరిపెడ మండలం ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా ఎడ్జెర్ల గ్రామానికి చెందిన సొంటి రజినికాంత్ గౌడ్ ను నియమిస్తూ మానుకోట జిల్లా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్ ఆదేశాలతో నియామక పత్రాన్ని రజినికాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన మరిపెడ మండల ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సొంటి రజినీకాంత్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చి, పార్టీని మండలంలో గ్రామాల వారీగా అభివృద్ధి చేస్తానని, అలాగే గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తానని, ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అలాగే నా ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర బిజెపి నాయకులు గాదె రాంబాబు ,పెద్దలందరికీ రుణపడి ఉంటానని, అలాగే నా పై నాయకుల ఆదేశాల మేరకు నడుచుకుంటూ వారి సలహాలు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## ఢిల్లీ జేఎన్యు విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం పట్ల హర్షం

### ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయదుందిబి మోగించిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలతో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఏబీవీపీ విద్యార్థి సంఘాన్ని ఓడించి తమ సత్తా చాటిందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో వామపక్ష కూటమి ఘన విజయం సాధించిందన్నారు ఢిల్లీ జే ఎన్ యు ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం సాధించడం సంతోషకరమన్నారు. ఈ విజయం మతోన్మాద శక్తులకు స్థానం లేదని సంకేతమిచ్చిందన్నారు. రానున్న కాలంలో మతోన్మాద శక్తులు ఆగడాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి నవీన్, కృష్ణ, నగర నాయకులు కుశాల్, పాష, రమేష్, నవీన్ పాల్గొన్నారు.

## బోధన్ లో అంబరాన్నంటిన హెూళీ సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంతో పాటు మండలంలో హెూళీ సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం పట్టణంలోని వార్డులలో, గ్రామాలలో గల ప్రధాన కూడళ్లలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో కామాదహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం హెూళీ పండగ పురస్కరించుకొని చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందోత్సాహల నడుమ వేడుకలు జరుపుకుని హెూళీ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శక్కర్ నగర్ లో హెూళీ వేడుకల్లో చిన్నారులు ఆనందోత్సాహల మద్య రక రకాల రంగులు చల్లుకుని వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## రెండోరోజు పలు గ్రామాల్లో హెూలీ పండగ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





హెూలీ పండుగ పురస్కరించుకొని రెండోరోజు సార్గమ్మ లేని గ్రామలైన ఎడపల్లి మండల కేంద్రంతో పాటు బాపూనగర్, ఎమ్మెస్సీ ఫారం, మంగల్పాహాడ్, కుర్నపల్లి, అంబెం, ఒడ్డాపల్లి ,ధర్మారం,ఠాణాకలాన్,ఏఆర్పీక్యాంప్ తదితర గ్రామాల్లో సోమవారం హెూలీ పండగ నిర్వహించారు. ఆదివారం కామదహణం నిర్వహించారు. ఈ మేరకు సోమవారం యువత, చిన్నా, పెద్దహెూలీ పండగను రంగులు జల్లుకొని ఉత్సాహంగా జరుపుకున్నారు.పలు గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా కుర్ణపల్లి గ్రామంలో హెూలీ పండుగ రోజు ప్రత్యేకత ఉ ంటుంది.ఈగ్రామంలో 90 కిలోల బరువుండే బండరాళ్ల గుండ్లను ఎత్తే పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈమేరకు పలువురు యువకులు ఆగుండ్లను ఎత్తేందుకు పోటీపడ్డారు. గుండ్లను ఎత్తిన యువకులను గ్రామపెద్దలు అభినందించారు.

## పండగపూట విషాదం

### అదుపుతప్పి రాయిని ఢీకొనడంతో వ్యక్తిమృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

ద్విచక్రవాహనం అదుపుతప్పిమృతి చెందిన ఘటన వెలుపు చూసింది. హెూలీ పండుగ రోజు విషాదం నెలకొంది. తోటి స్నే హితులతో సంబరాలు జరుపుకోకముందే, మృతుని కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వాహనం అదుపుతప్పి బండరాయిని డికొనడంతో యువకుడు సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు మాక్లూర్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, మాణిక్ బండార్ గ్రామంలోని మహా లక్ష్మి నగర్ కు చెందిన కోళ్లపాక సాయిలు (24), వారం రోజుల క్రితం మేస్త్రి పని చేయడానికి ఆలూరు గ్రామానికి వెళ్ళాడు. హెూలీ పండుగను తన స్వంత గ్రామంలో జరు పుకోవడానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా,మార్గం మధ్యలోకల్లెడ గ్రామ శివారులో, అదుపుతప్పి పడడంతో బండరాయుని ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని అన్న కోళ్లపాక నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు .





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-03-2024



# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్.. బిఆర్ఎస్‌ను వీడి బీజేపీలోకి..



## భారీగా చేరిన నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పార్టీకి గుడ్ బై చెప్పి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో నాయకులు బిజెపిలో భారీగా చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం ప్రధానమంత్రి మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బిబి పాటిల్ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కుంట రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, మార రమేష్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు


# కోనాపూర్ లో అలరించిన జడ కొప్పు ఆటలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని కోనాపూర్ గ్రామంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం హోలీ పండుగ రోజున సాయంత్రం జడ కొప్పు ఆట ఆడారు. కోలాటం పాటలు పాడుతూ ఆడుతుంటే పైన తాళ్లు అల్లుకుంటాయి. ఈ కోలాటంలో గ్రామ యువకులు ఉత్సాహంగా ఆడుతారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బాలరాజ్ గౌడ్, శ్రీనివాస్, దశరథ్, వడ్ల శ్రీనివాస్ ,వీరేందర్, భాస్కర్, సాలె శంకర్, ప్రవీణ్ ,కుమ్మరి అశోక్, తదితరులు, పాల్గొన్నారు.

# ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

జహీరా బాద్ బి ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు చెప్పారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మున్నూరు కాపు కులస్తులు సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనిల్ కుమార్ ను ఎంపీగా గెలిపించాల ఈ సందర్భంగా కోరారు.

# జేసిఐ ఇందూర్ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నగరంలోని మారుతీ నగర్‌లో గల స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులకు జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ బంధన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ సహకారంతో స్నేహ సొసైటీ విద్యార్థులకు హోలీ సందర్భంగా ఈ సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. స్నేహ సొసైటీ యాజమాన్యానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నయన్, నాగేందర్, జైపాల్, సందీప్, రామ్మోహన్, స్వరూప్ కుమార్ పాల్గొన్నారు.

# హున్సా లో ఆనవాయితీగా కొనసాగుతున్న పిడిగుద్దులాట

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హున్సా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న పిడిగుద్దులాట ఆనవాయితీ ప్రకారం ఈ ఏడు కొనసాగింది. ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో కామాదహనం కార్యక్రమం నిర్వహించి సోమవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మల్ల యోధుల పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం సాయంత్రం గ్రామ నడి బొడ్డులో హనుమాన్ మందిరం వద్ద పిడిగుద్దులాట ఆడేందుకు ఏర్పాటు చేసిన స్థలం వద్దకు గ్రామస్తులు తండపతండాలుగా తరలివచ్చారు. అక్కడ పాతి పెట్టిన మూడు కర్రలకు కట్టిన తాడును ఒక చేతితో పట్టుకుని, మరో చేతితో చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరి నొకరు 10 నుండి 15 నిమిషాలు పిడిగుద్దులాట వర్షం కురిపించారు. ఇన్ని సంవత్సరాలుగా పిడి గుద్దులాట కొనసాగిస్తున్న ఎవరికి పెద్ద గాయాలు కావని గ్రామ పెద్దలు తెలిపారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనవాయితీ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పిడిగుద్దులాట వల్ల పిల్ల, పాపలతో, పాడి పంటలతో సంతోషంగా ఉంటామని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. పిడిగుద్దులాట కార్యక్రమాన్ని చూడటానికి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పిడి గుద్దులాటకు ముందుగా గ్రామ పెద్దలు భాజా భజంత్రీలతో పిడిగుద్దులాట స్థలానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.

# హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని

## సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ రూరల్ స్టేషన్ పరిధిలోని ప్రజలు హోలీ పండుగను తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్ ప్రజలకు సోమవారం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ నేపథ్యంలో ప్రజలు చెరువులు, నీటి కుంటల వద్దకు వెళ్లి స్నానాలు చేయరాదని ప్రమాదల గురికాకుండా తగు జాగ్రత్తలు వహించాలని వారు కోరారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో సోమవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. కేరింతలు, ఆనందో త్సవాల మధ్య హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని వీధులలో చిన్నారులు, యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. ఇలా రంగులు చల్లుకోవడం వల్ల ప్రేమ సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని నమ్ముతారు. ప్రేమ, అభిరుచి, భావోద్వేగాలు, బంధుత్వాలు ప్రతీకగా వెలిగిరిస్తాయని భావిస్తారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఆడి, పాడి రంగులు పూసుకుంటూ సందడి చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


# చింతకాని మండలంలో పెద్దపులి కలకలం

## చివరకు హైనా(నక్క)గా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు.

## సెమీఫైనల్ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల పరిధిలోని వందనం గ్రామంలో మొక్క జొన్న పొలానికి నీళ్లు కడుతుండగా వింతగా కనిపించిన జంతువుని చూసి పెద్దపులి అని భయపడిన స్థానిక రైతు షేక్ గాలి సాహెబ్ వెంటనే అప్రమత్తమై అటవీశాఖ అధికారులు, చింతకాని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతు చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం ఆ జీవి హైనా జాతికి చెందిన నక్కగా గుర్తించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి వేణుమాధవ్.




# హోళీ పండుగ సందర్భంగా కార్యకర్తలతో కలిసి సంబురాల్లో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడ్కోల్ గ్రామంలో బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన ఇంటి వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి హోలీ పండుగ సందర్భంగా రంగులు చల్లుకుని, నియోజక వర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి .ఈ హోలీ పండుగ సంబరాల్లో కామారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజి రెడ్డి, పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బాన్సువాడ సొసైటీ చైర్మెన్ కృష్ణ రెడ్డి, బుడ్మి సొసైటీ ఛైర్మెన్ గంగారాం,మున్సిపల్ కౌన్సిలర్లు లింగమేశ్వర్, కిరణ్, అమర్, మండల నాయకులు గోపాల్రెడ్డి,నార్ల ఉదయ్, లింగం, కనుకుట్ల రాజు ,స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘర్షణలకు పాల్పడితే బైండోవర్ కేసులను నమోదు

## సామాజిక మాధ్యమాలలో పోస్టులపై అప్రమత్తంగా ఉండాలి

## అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని పలువురిపై కేసు నమోదు

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నందున చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల్లో ఎలాంటి అనుమ తులు లేకుండా మద్యం విక్రయిస్తున్న షాపులపై ఆదివారం పోలీసులు దాడి చేసి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని పలువురుపై కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండల ప్రజలు ఎన్నికల కోడ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్, మాధ్యమాల్లో ఒకరి మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదన్నారు. గొలు సుకట్టు మద్యం షాపులు నిర్వహించరాదని. రాజకీ యాలకు సంబంధించి ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాద న్నారు. గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే అలాంటి వ్యక్తులను గుర్తించి వారిపై బైండోవర్ల కేసులు అవసరమైతే ఎన్నికల నియమావళి ప్రకారం రౌడీ షీట్ సైతం ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల ఎస్సైలు మాచినేని రవి, చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



TIMES OF VARTHA (25-03-24)f_times of varha main (13-2).qxd 3/26/2024 5:30 AM Page 4



# ఎద్దు ఏడ్చిన ఎవుసం

# రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడుతుందా?

- మెదక్ జిల్లా అన్నదాతల ఆవేదన
- నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల డిమాండ్
- అకాల వర్షం తో పంటలకు నష్టమా?
- ఎండిన పంటలకు పెట్టుబడి కాలేదా?
- నీళ్లు లేక ఎండి పోతే నష్టం కాదా?

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లాలో బావి, బోరు నీళ్లతోపాటు ట్యాంకర్లు, కిలో మీటర్ల కొద్దీ పైపులైన్లు వేసుకుని అరిగోస పడి కాపాడుకున్న కాసింత పంటలు కూడా అకాల వర్షాలకు ఆగమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా వడగండ్ల వానలు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. కరువు ఒక వైపు, అకాల వర్షాలు మరో వైపు అన్నదాతలను కోలుకోని దెబ్బతీశాయి. పంటలు కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులకు భరోసా ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం విషయంలో పరిహాసమాడుతున్నది. కేవలం అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు మాత్రమే పరిహారం ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు పంట నష్టం సర్వే చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసింది. కానీ నీళ్లు లేక ఎండిపోయిన పంటలపై మాత్రం ప్రభుత్వం ఇప్పటి వరకు నోరు మెదపలేదు. వర్షాలతో దెబ్బతింటేనే పంట నష్టమా ? .. నీళ్లు లేక పంటలు ఎండిపోతే నష్టం కాదా ? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎండిన పంటల సాగుకు పెట్టుబడి పెట్టలేదా ? అని నిలదీస్తున్నారు.

## రైతులపై పగబట్టిన ప్రకృతి

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వడగండ్ల వానతో సుమారు 50 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసిన తరువాత వాస్తవ నష్టంపై స్పష్టత వస్తుంది.

అయితే రాష్ట్రంలో వడగండ్లతో జరిగిన నష్టం కంటే కాంగ్రెస్ తెచ్చిన కరువు కాటే ఎక్కువగా ఉన్నది. సాగునీళ్లు కరువై పంటలు ఎండిపోయి రైతులకు తీరని నష్టం జరిగింది. ఈ యాసంగిలో 66 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో సుమారు 30 శాతం పంటలు సాగునీళ్లు లేక ఎండి పోతున్నట్టు అంచనాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 15 లక్షల ఎకరాల్లో వరి పంట ఎండిపోయినట్లు సమాచారం. వచ్చే నెల రోజుల్లో మరో 5 -10 లక్షల ఎకరాల్లో వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉంది. అంటే ఈ ఒక్క సీజన్‌లోనే ఒక్క వరి పంటనే 20-25 లక్షల ఎకరాల్లో ఎండిపోతుండడం గమనార్హం. ఈ విధంగా వర్షాలతో తక్కువ నష్టం జరిగితే సాగునీళ్లు లేక ఎండిన పంటలతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది

## ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి

ప్రభుత్వంమార్క్ రాజకీయం చేస్తుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరువుతో పోల్చుకుంటే వర్షాలతో జరిగిన నష్టం చాలా తక్కువే. కాంగ్రెస్ మంత్రులు కరువు రైతులను గాలికొదిలి.. వడగండ్ల రైతులను ఆదుకుంటామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. దీనిపై పంటలు ఎండిపోయిన రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆలోచనను తప్పుపడుతూ.. నష్టం ఏ విధంగా జరిగినా నష్టమే అనే కనీస విజ్ఞత ప్రభుత్వానికి లేదా అని మండిపడుతున్నారు. తక్కువ మంది రైతులకు ఎంతో కొంత పరిహారం అందించి సర్కారు చేతులు దులిపేసుకోవాలని చూస్తుందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి రైతులపై ప్రేమ, వారిని ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే వడగండ్లతో పాటు సాగునీళ్లు లేక పంటలు ఎండిపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఎండిన పంట నష్టంపై వెంటనే సర్వే చేయాలని రైతులు పట్టుపడుతున్నారు.

## మేమేం పాపం చేశాం

సాగునీరందక పంట ఎండిపోయి రోదిస్తున్న రైతులం మేమేం పాపం చేశాం. ప్రభుత్వం మమ్మల్ని ఎందుకు ఆదుకోదు. ఇంకొక తడికి నీరందితే పంట మొత్తం చేతికందేది. అలాంటిది పూర్తిగా ఎండిపోయిన పంటలతో ఎక్కువ నష్టం వాటిల్లింది. పంటను కాపాడుకోవడానికి పెట్టుబడి పెరిగింది. కానీ ఫలితం దక్కలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట ఎండిపోయిన రైతులకు కూడా నష్టపరిహారం అందించాలి.

## నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం లోని ప్రజలకు సోమవారం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హెూలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు హెూలీ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందాన్ని గడుపు కోవాలని, అజాగ్రత్తగా ఉండి ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరి జీవితం రంగుల మాయం కావాలని ఆయన కోరారు.

## విస్తృత స్థాయి సమావేశానికి తరలిరావాలి

### పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించే నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశానికి తరలిరావాలని బారాస రాష్ట్ర యువ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బారాస పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ లు హాజరుకానున్నట్లు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ఎండల లక్ష్మీనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఎండల లక్ష్మీనారాయణ ప్రజలకు సోమారం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగ నేపథ్యంలో చెరువులు, కాలువల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికా వద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆనందోత్సవాల మధ్య హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో హెూలీ సంబరాలు ఆనందోత్సవాల మధ్య ప్రజలు జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు పలు రకాల రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పలు గ్రామాలలో పిల్లలు, యువకులు విద్యార్థులు హెూలీ సంబరాలలో మునిగి తేలిపోయారు. ప్రతి ఒక్కరి జీవితాలు రంగుల మాయంగా మారిపోవాలన్నా సంకల్పంతో పెద్ద ఎత్తున రంగుల పండుగ చేసుకున్నారు.

## హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హెూలీ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ సందర్భంగా సోమవారం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఉండే రంగులను వాడాలని, రసాయనాలు ఉన్న రంగులు వాడడం వల్ల అనారోగ్యానికి గురవుతారని హెూలీ పండుగ నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.

## ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో కామదహన యజ్ఞం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని ఆర్య సమాజ్ ఆవరణలో ఆదివారం హెూలీ పండుగ సందర్భంగా కామ దహన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కామదాల యజ్ఞంలో పాల్గొన్న భక్తులు ఎండు కొబ్బరి, ఎండు తులసి, నవధాన్యాలు యజ్ఞంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్య సమాజ్ అధ్యక్షుడు గంప నరేష్ గుప్తా తో పాటు ఆర్య సమాజ్ నిర్వాహకులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## హెూలీ పండుగ అందరి జీవితాల్లో సంతోషం కలిగించాలీ

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్


టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెూలీ పండుగ వేడుకలు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కెకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ట్రైనింగ్ ఐపీఎస్ చేతన్ పండరి, డిఎఫ్ఓ విశాల్ బత్తుల,అదనపు ఎస్పీ చెన్నయ్య, తదితర జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు తదితరులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఈత కోసం వెళ్లి నీటిలో మునిగి గొర్రెల కాపరి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



పెద్ద శంకరంపేట మండలం కొప్పుల్ శ్రీ ఉమా సంగేశ్వర ఆలయ సమీపంలో నిజం సాగర్ బ్యాక్ వాటర్ నీటిలో మునిగి గొర్రెల కాపరి చౌదరిపల్లి రాజు వయసు 32 మృతి చెందాడు. నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన రాజు గొర్రెల మేపడానికి నిన్న నిజాంసాగర్ వైపు వచ్చాడు బ్యాక్ నీళ్లలో ఈత కోసం వెళ్లి గల్లంతయ్యాడు. ముత్తృశవాన్ని బయటకు తీయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్పిజి ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా కంటి శాస్త్ర చికిత్సలు

టైమ్స్ ఆఫ్ వార్త - తూప్రాన్ మెదక్



మెదక్ జిల్లా తూప్రాన్ ప్రొడ్యూసర్ పరిధిలోని వృద్ధులకు ఎల్ పేజీ ఇండియా స్వచ్ఛంద సంస్థమైండ్ ట్రీ కంపెనీ సహకారంతో కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించింది. హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రిలో 140 మంది వృద్ధులకు ఆపరేషన్లు చేసేందుకు ఎంపిక చేశారు. మొదటి విడత ఆపరేషన్లకు వృద్ధులను పంపారు విడుదలవారీగా అందరికీ శాస్త్ర చికిత్సలు చేయిస్తామని సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నక్క మహేష్ తెలిపారు.

## పురపాలక సంఘం తూప్రాన్‌కు కోర్టు మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త - తూప్రాన్ మెదక్




మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి కోర్టు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులను జారీ చేశారు గత కొన్నాళ్లుగా తూప్రాన్ పట్టణానికి కోర్టును మంజూరు చేయాలని డిమాండ్ ఉండగా తాజాగా ప్రభుత్వం జూనియర్ సివిల్ జడ్జ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టును మంజూరు చేసింది.ఈ సందర్భంగా తూప్రాన్ ప్రజలు మాట్లాడుతూ తూప్రాన్ పట్టణ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నందుకు ఈరోజు మా కళా సహకారమైందని హర్షం వ్యక్తం చేశారు..

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని చెప్పే అధికారులే పట్టించుకోరు

### టేక్మాల్ మండలంలో జోరుగా అక్రమ కలప వ్యాపారం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

టేక్మాల్ మండలంలో అక్రమ కల్ప వ్యాపారం జోరుగా సాగుతుంది. కుసంగిలో గత నెల రోజులుగా పచ్చని చెట్లను నేలమట్టం చేసి అక్రమంగా కలపత్రదిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. హరితహారం పేరుతో ప్రభుత్వం మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని ప్రచారం చేస్తుంటే మరోపక్క పచ్చని చెట్ల నిలవటం చేసి అక్రమార్కులు కలప వ్యాపారం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు



చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

TIMES OF VARTHA (25-03-24)f_times of varha main (13-2).qxd 3/26/2024 5:30 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-03-2024



# ఘనంగా 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ఆర్ సి ఐ రోడ్డులోని ఎస్ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 25 నుండి 27 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు లక్ష్మీ గణపతి కుబేర యజ్ఞం, అఖండ జ్యోతి ప్రజ్వలన, కలశ స్థాపన సురిశెట్టి సత్యవేణి శ్రీనివాస్ గుప్తా, విఘ్నేశ్వర ప్రతిష్ట సామల వినోద రంగారెడ్డి, విద్యా నందగిరి స్వామి చిత్రపటావిష్కరణ సరాబు పద్మజ లక్ష్మణ్ గుప్తా, శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం ఇతర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షులు పరమాత్మ నందగిరి స్వాముల వారు, ఉపన్యాసకులు శుద్ధ చైతన్య నందగిరి స్వాములవారు, మాజీ డిజిపి అరవిందరావు, విశ్రాంత ఆంధ్ర ఉపన్యాసకులు కసిరెడ్డి వెంకటపతి రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, శ్రీ మలయాళ స్వాముల వారి భక్త బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి బీపీ



షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పన అరుణాదేవి కృష్ణ ప్రసాద్, రెడ్డి శెట్టి ధనలక్ష్మి చంద్రశేఖర రావు, అల్లాడి సత్యవతి నాగభూషణ్ గుప్త, మేడం మేఘమాల దయాకర్ గుప్తా, కటకం సవిత శివకుమార్ గుప్తా, లింగా కృష్ణవేణి ప్రకాష్ గుప్తా పాల్గొన్నారు, బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ యజ్ఞ పర్యవేక్షకులుగా ఉన్నారు. వేదాంత జ్ఞాన సభలను ఉచితంగా జరుపుకొనుటకు సామల రంగారెడ్డి, సామల నవీన్ రెడ్డి, సామల ప్రవీణ్ రెడ్డి, సామల అజయ్ రెడ్డి వారి సహాయ సహకారాలు అందించారు.

# మెదక్ జిల్లాలో భానుడి భగభగ

### ఐదు రోజులు జాగ్రత్తగా ఉండండి

### వాతావరణ శాఖ హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్




మెదక్ జిల్లాలో భానుడు భగభగ మండుతున్నాడు. మండుతున్న ఎండలతో జనం అల్లాడిపోతు న్నారు. వేడి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో ఎండలు విపరీతంగా పెరగనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మొన్నటివరకు అకాల వర్షాలు కురిస్తే..ఇప్పుడు ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో ఎండల తీవ్రంగా ఉందని జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఆదివారం నుంచి తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయని హైదరాబాద్ లోని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంఅవుతాయని పేర్కొన్నారు. దక్షిణదిశ నుంచి రాష్ట్రంలోకి కిందిస్థాయి గాలుల వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని పేర్కొన్నారు. రెండు డిగ్రీల సెల్సియస్ నుంచి 3 డిగ్రీల వరకు టెంపరేచర్ పెరిగే ఛాన్స్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎండ తీవ్రంగా భారీగా ఉంది. భానుడు భగభగ ఎక్కువవుతుందని, ఈ జిల్లాతో పాటు సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్ వంటి మరికొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాయని తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో శనివారం నాడు 39.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయినట్లు ఐఎండీ తెలిపింది. సంగారెడ్డి జిల్లా కల్హేరిలో ఉష్ణోగ్రతలు 38.7 డిగ్రీలు నమోదు కాగా, మెదక్ జిల్లా శివ్వంపేటలో 37.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఎండల భారీగా నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారల్ను సూచిస్తున్నారు. పగటిపూట అవసరం ఉంటే తప్పా బయటకు రావొద్దంటున్నారు అధికారులు. ఈ సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. అటు ఎమర్జెన్సీ పరిస్థితుల్లో బయటికి వెళ్లినవారు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటివాటిని అధికంగా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

## గీతా భవన్ 30వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవం

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట, మెదక్



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో శ్రీ మగ్భగవద్గీత సేవా సమితి 30వ వార్షికోత్సవం సందర్భంగా గీతాభవన్ సేవా సమితి నిర్వాహకుల ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉదయం భక్తులు నగర సంకీర్తన కార్యక్రమం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మశ్రీ డోర్భల ప్రభాకర శర్మ వేద పండితులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో భగవద్గీతను నిత్యము పారాయణం ద్వారా హిందూ సనాతన ధర్మాన్ని ప్రజలకు అందజేయాలని సంకల్పంతోనే 1994లో రామాయంపేటలో గీతాభవన్ ప్రారంభించబడిందని తెలిపారు. భక్తులు దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని కాపాడుతూ గీత పారాయణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకొని భక్తి మార్గంలో నడుచుకోవాలని ఆయన సూచించారు. మధ్యాహ్నం గీతా యజ్ఞము,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు దాతలకు సన్మాన కార్యక్రమం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణానంద స్వామి, దొర్భల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్‌పై బెంగళూరు గెలుపు

**బెంగళూరు:** ఐపిఎల్‌లో భాగంగా చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. నాలుగు వికెట్ల తేడాతో ఆర్ సిబి గెలుపొందింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరు 19.2 ఆరు వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను పూర్తి చేసింది. విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. విరాట్ 49 బంతుల్లో 77 పరుగులు చేసి హర్షల్ పటేల్ బౌలింగ్‌లో హర్‌ప్రీత్ బ్రార్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. చివరలో దినేష్ కార్తీక్(28), మహిపాల్ లిమ్రోర్(17) మెరుపులు మెరిపించడంతో గెలుపొందారు. పంజాబ్ బౌలర్లలో కగిసో రబడా, హర్‌ప్రీత్ బ్రార్ చెరో రెండు వికెట్లు తీయగా శ్యామ్ కరణ్, హర్షల్ పటేల్ చెరో ఒక వికెట్ తీశారు.

## బిజెపి ఓబీసీ మోర్చా మరిపెడ మండల అధ్యక్షుడిగా సొంటి రజనీకాంత్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మానుకోట జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం బీజేపీ పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్ష నియామకాల్లో భాగంగా బీజేపీ మరిపెడ మండలం ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా ఎడ్జెర్ల గ్రామానికి చెందిన సొంటి రజినికాంత్ గౌడ్ ను నియమిస్తూ మానుకోట జిల్లా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్ ఆదేశాలతో నియామక పత్రాన్ని రజినికాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన మరిపెడ మండల ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సొంటి రజినీకాంత్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చి, పార్టీని మండలంలో గ్రామాల వారీగా అభివృద్ధి చేస్తానని, అలాగే గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తానని, ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అలాగే నా ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర బిజెపి నాయకులు గాదె రాంబాబు ,పెద్దలందరికీ రుణపడి ఉంటానని, అలాగే నా పై నాయకుల ఆదేశాల మేరకు నడుచుకుంటూ వారి సలహాలు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## బిక్కనూర్ పోలీస్ స్టేషనలో హెూలీ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ పోలీస్ స్టేషన్ లో హెూలీ వేడుకలు నిర్వహించారు. సీఐ సంపత్ ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో పోలీసుసిబ్బంది రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.


## ఘనంగా హెూలీ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె సోమవారం మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్దలు అడ మోగ తేడాలు లేకుండా కలిసి కట్టు గ విధుల్లో రంగులు చల్లుకుంటూ కేరింతలతో తమ తమ ఆనందాలను పంచుకున్నారు. చివరిగా ఒక చోట చేరి గ్రూప్ లు గ్రూప్ లు ఫోటోలు దిగుతూ సందడి చేశారు . ఈ కార్యక్రమం లో యం పి టి సి పగడాల విద్యా వతి వెంకట్ రెడ్డి బద్రా రెడ్డి కర్ణకర్ రెడ్డి ఉపేందర్ రెడ్డి రామ కృష్ణ సూర్య తేజ సాయి తేజ సుదీర్ నాగరాజు రామ్ లక్ష్మణ్ యల్లేష్ సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రోహిత్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - పాపన్నపేట్, మెదక్

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి లో గల శ్రీ అనంత పద్మ స్వామి ఆలయాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. తధానంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అక్కడ ఉన్న దేవస్థాయ కమిటీ సభ్యులు స్వామివారి మెమెంటోను ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# మహిళలు చిన్నారుల సందడితో రంగుల మయమైన శుభోదయ కాలనీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



పండుగలు ప్రజల మధ్య ఆత్మీయ బంధాలను చేరువ చేస్తాయి. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సహాలతో జరుపుకునే పండుగల్లో హెూలీ పండుగ ప్రత్యేకత వేరు. చిన్న పెద్ద ఆడ మగ అనే భేదం లేకుండా కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగు పొరుగు వారితో కలసి రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ కన్నుల పండుగగా జరుపుకుంటారు. సోమవారం హెూలీ పండుగను పురస్కరించుకొని హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో మహిళలు పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి కాలనీలో నివసించే చిన్నారులు గల్లీలో తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తలపై కోడిగుడ్లు కొట్టుకుంటూ హెూలీ పండుగకు వన్నె తీసుకువచ్చారు. ఉమా, రేవతి,సౌజన్య,లావణ్య, హాసిని, సునీత,భార్గవి,లక్ష్మి, నాగశ్రీ,నవ్య,అక్షిత, ఉమామహేశ్వరి, అనుప్రియ,చరత్ బాబు (రిక్కీ),సతీష్ (లక్కీ), హర్షవర్ధన్ (నాని),చెర్రీ, సాయి,వర్షిని హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-03-2024
6

# అంగరంగ వైభవంగా యాదాద్రిలో హోలీ వేడుకలు



**వసంతకాలం సందర్భంగా ఆనందోత్సవాలతో రంగులు చల్లుకొని జరుపుకున్న హోలీ**

**హోలీ సంబరాలను ప్రారంభించిన రాచకొండ ఏసిపి రవి కిరణ్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



పురాణాలలో వివరించిన ప్రకారము హోలికా అనే రాక్షసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న సందర్భంగా ప్రజలందరూ భగవంతుడితో ఆ రాక్షసిని అంతమొందించాలని వేడుకోవడంతో భగవంతుడు ప్రజల విన్నపాన్ని మన్నించి హోళికాలిఅనే రాక్షసిని అంత మొందించడంతో ఆనందోత్సవాలతో ప్రజలు రంగులను జల్లుకొని ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ హోలీ పండుగ హోలిక పౌర్ణమి అని కూడా చెప్పుకుంటారు. నాటినుండి ప్రజలందరూ ఈ హోలీ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాచకొండ భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ నూతన రంగులతో తిలకం పెట్టి హోలీ పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రవికుమార్ చిలకల పేర్ తోరణంతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు చల్లుకొని సాంప్రాదాయసిద్ధంగా శాంతియుత వాతావరణంలో సామరస్యభావంతో రంగుల హరివిల్లుగా జరుపుకున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా యువకులు భువనగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఒకరికి ఒకరు రంగులు జల్లుకొని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ పండుగను జరుపుకోవాలని కోరారు. హోలీ పండుగ భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ పచ్చల జగన్, ఒడిచర్ల కృష్ణ యాదవ్, చందు,తుమ్మల వినోద్,, హీరేకార్ శ్రీను,తోర్రి సురేష్,నాగరాజ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బ్యాంకు అప్పులు కట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)..

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా రైతుబంధు రాలేదు. అధికారంలోకి రాగానే రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మేం కాంగ్రెస్ లాగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయం. వెంటనే రైతుబంధు ఇవ్వమని కోరుతున్నాం. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం సాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులకు మేలు జరిగితే.. మేం కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం, ఫిర్యాదు చేయం. స్వాగతిస్తాం.. రాజకీయాల కంటే రైతు ప్రయోజనాలు ముఖ్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**దేవుడి లాంటి కేసీఆర్‌ను ఓడగొట్టుకున్నాం..**

కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్ ఇచ్చాం. మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు అయ్యాయి. నేరుగా రైతుబంధు పంపిణీ చేశారు. రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా రైతులకు అందించి లక్షకు పైగా రైతు కుటుంబాలను ఆదుకున్నాం. తుమ్మల నాగేశ్వర్ రావు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టును 9 నెలల్లో పూర్తి చేసి పాలేరు నియోజకవర్గంలో సాగునీరు అందించాం. ఇలా రైతులకు మేలు జరిగిదంటే కేసీఆర్ హయాంలోనే. కేసీఆర్ హయాంలో రైతుల మోటార్లు కాలలేదు. నీళ్లకు ఇబ్బంది రాలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలలేదు అని మహిళా రైతులు స్పష్టం చేశారు. దేవుడి లాంటి కేసీఆర్‌ను ఓడగొట్టుకొని, దెయ్యం లాంటి కాంగ్రెస్‌ను గెలిపించుకున్నామని రైతులు పేర్కొన్నారని హరీశ్‌రావు తెలిపారు.

**100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య :**

వ్యవసాయానికి సరిగ్గా నీళ్లు ఇవ్వక, సరిపడ కరెంట్ సరఫరా చేయక, ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు. 180 మంది రైతుల ఆత్మహత్య గురించి ఆలోచించడం లేదు. అధికారుల బృందాన్ని కూడా పంపించలేదు. పరిస్థితిని సమీక్షంలేదు. రైతులకు భరోసా కల్పించలేదు. కేసీఆర్ హయాంలో బోరు బండ్లు కనిపించలేదు. క్రేన్లు కనిపించలేదు. కానీ ఇవాళ బోర్ల పొక్కల్లోనే రైతుల చెమట చుక్కలు పోతున్నాయి. అప్పుల పాల్కె ఆందోళనకు గురవుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రూరల్ స్టేషన్ పరిధిలోని ప్రజలు హోలీ పండుగను తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్ ప్రజలకు సోమవారం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ నేపథ్యంలో ప్రజలు చెరువులు, నీటి కుంటల వద్దకు వెళ్లి స్నానాలు చేయరాదని ప్రమాదల గురికాకుండా తగు జాగ్రత్తలు వహించాలని వారు కోరారు.

## కోనాపూర్‌లో అలరించిన జడ కొప్పు ఆటలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని కోనాపూర్ గ్రామంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం హోలీ పండుగ రోజున సాయంత్రం జడ కొప్పు ఆట ఆడారు. కోలాటం పాటలు పాడుతూ ఆడుతుంటే పైన తాళ్లు అల్లుకుంటాయి. ఈ కోలాటంలో గ్రామ యువకులు ఉత్సాహంగా ఆడుతారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బాలరాజ్ గౌడ్, శ్రీనివాస్, దశరథ్, వడ్ల శ్రీనివాస్ ,వీరేందర్, భాస్కర్, సాలె శంకర్, ప్రవీణ్ ,కుమ్మరి అశోక్, తదితరులు, పాల్గొన్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..

(మొదటి పేజీ తరువాయి)..

ఆసిఫాబాద్ (కుమ్రంభీం) 40.9, చాప్రాలా (ఆదిలాబాద్) 40.8, రైనిగూడెం (సూర్యాపేట) 40.7, కోరట్‌పల్లి (నిజామాబాద్) 40.7, వడ్డేమాన్ (మహబూబ్‌నగర్) 40.6, దస్తూరాబాద్ (నిర్మల్) 40.6, ఆదిలాబాద్ 40.5, సిరికొండ 40.5, డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోద్కెనట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది. రాబోయే రోజులు ఉష్ణోగ్రతలు మరో రెండు మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉదయం సమయంలో స్వల్పంగా ఆకాశం మేఘావృతమై ఉంటున్నది. మధ్యాహ్నం వరకు ఎండ దంచికొడుతున్నది. ఇక హైదరాబాద్‌లోనూ వచ్చే రాగల ఐదురోజులు ఎండ తీవ్రత కొనసాగు అవకాశం ఉందని.. ఉదయం సమయంలో పొగమంచు పరిస్థితులుంటాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి శ్రావణి తెలిపారు. రాత్రిపూట 25–26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని.. ఏప్రిల్, మే మాసాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపారు.

## హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్..

(మొదటి పేజీ తరువాయి)..



గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ (గోండు) గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన (బంజారా/లంబాడా) గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు.

## ఘనంగా హోలీ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

మండలంలోని వివిధ గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు మహిళలు చిన్నారులు సోమవారం ఉదయం నుండే గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ హోలీరంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో హోలీ సంబరాలతో వీధులన్నీ రంగుల మయమైపోగా యువకులు చిన్నారులు విద్యార్థులు మహిళలు తమ వయసుతో భేదం లేకుండా హోలీ వేడుకల్లో కేరింతలు కొడుతూ గ్రామాల్లో డప్పు చప్పులతో నుత్యాలు చేసుకుంటూ వీధుల్లో తిరుగుతూ ఒకరినొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతి సంవత్సరం జరిగే హోలీ సంబరాలు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మోదుగు పూలుతోపాటు వివిధ రంగులతో తయారుచేసిన రంగుల నీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. అలాగే కొంతమంది రంగులను చల్లుకుంటూ బైకులపై తిరుగుతూ కేరింతలు కొట్టారు మండలంలో వివిధ రాజకీయ పార్టీలతో పాటు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు హోలీ పండుగను ప్రశాంత గా మండలంతో పాటు వివిధ గ్రామాలో జరుపుకున్నారు.

## లాస్యను హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

**ఐద్వా మహిళా సంఘం డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లాస్యను హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఐద్వా సంఘం నాయకురాలు బెజ్జం సుజాత డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో సంతోష్ నగర్ కు చెందిన లాస్య కుటుంబాన్ని ఐద్వా నాయకులు పరామర్శింసియారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ లాస్య అనే మహిళపై అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని హత్య చేసిన నిందితుడు హత్య జరిగిన స్థలంలో చాకు, ఐఫోన్ అక్కడే వదిలినప్పటికీ హత్య జరిగి మూడు రోజులు అవుతున్న ఇప్పటివరకు నిందితుల ఆచూకీ దొరకకపోవడం గమనార్ధం అన్నారు. ఈ విషయంపై ఆర్మూర్ పోలీస్ వ్యవస్థ స్పెషల్ ఫోకస్ పెట్టి నిందితులను అదుపులో తీసుకొని లాస్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లాస్యకు ఎనిమిది నెలల పాప కూడా ఉందని, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుందని, మహిళలకు ఇంట్లో కూడా రక్షణ లేకపోతే ఏ రకమైన చర్యలు తీసుకోవాలో ఇప్పటికే చాలా రకాల చట్టాలు ఉన్నప్పటికీ అవి కొంతమందికి చుట్టాలుగా మారి అఘాయిత్యాలకు పాల్పడుతున్న కొంతమంది దుండగులకు గుణపాఠం చెప్పే విధంగా పోలీస్ వ్యవస్థ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐద్వా డిమాండ్ చేశారు. లేనీ పక్షంలో లాస్య కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమం చేపడతామని ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూరు పట్టణ అధ్యక్షురాలు అరుణ, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)..



ను బయటకు తీశారు. ఎదిగిన కొడుకులు ఇలా అర్ధాంతరంగా ప్రాణం కోల్పోవడంతో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామస్తులు ఘటనా స్థలానికి పెద్దఎత్తున చేరుకున్నారు. కుటుంబీకులతో పాటు గ్రామస్తులంతా వారితో గడిపిన క్షణాలను గుర్తు చేసుకొని కంటతడి పెట్టుకున్నారు.

**మృతదేహాలను పరిశీలించిన ఎస్పీ**

నలుగురు యువకుల మృతదేహాలను ఎస్పీ సురేష్‌కుమార్ సంఘటన స్థలంలో పరిశీలించారు. మృతికి కారణాలపై విచారణ చేపడతామని ఎస్పీ తెలిపారు. మితిమీరిన సరదాలతో యువత ప్రాణాల మీదికి తెచ్చుకోకూడదని, పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. సరదా జీవితంలో ఎప్పటికీ ఉంటుందని, కానీ ప్రాణం పోతే తిరిగి రాదని గమనించాలన్నారు. ఈ ఘటన చాలా బాధాకరమని, నాలుగు కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చిందన్నారు. ఈత రాకుండా నదిలోకి వెళ్లకూడదని సూచించారు. ఆయన వెంట ఏఎస్పీ దేవీసింగ్, డీఎస్పీ కరుణాకర్, ఎస్ఐ మధుకర్ ఉన్నారు.

**దండేపల్లిలో..**

జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన గోపులపురం కార్తీక్(18) హోలీ వేడుక అనంతరం స్నానానికెళ్లి మృతిచెందాడు. అమ్మమ్మ ఊరైన మామిడిపల్లి గ్రామానికి తరచూ వచ్చి వెళ్తూ ఉంటాడు. స్నేహితులు హోలీ వేడుకలకు రమ్మని పిలవగా సోమవారం వెళ్లాడు. ఈ క్రమంలో హోలీ వేడుకల అనంతరం స్నానం చేసేందుకు మండలంలోని తానిమడుగు వద్ద గల గూడెం ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో నీటిలో గల్లంతయ్యాడు. స్నేహితులు ఎంత వెతికినా కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. చివరకు కార్తీక్‌ను గాయాలతో స్థానిక ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే యువకుడు మృతిచెందాడని వైద్యులు తెలిపారు. మృతుని తల్లి గోపులపురం అశ్విని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ స్వరూప్‌రాజ్ తెలిపారు.

**కాలు జారి వాగులో పడి బాలుడి మృతి ఆదిలాబాద్ రూరల్‌లో..**

ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సమీపంలోని భీంసరి వాగులో కాలు జారి పడి బాలుడు మృతిచెందాడు. ఎస్‌హెచ్‌ఓ సునిత తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని జైజవాన్‌నగర్‌కు చెందిన హర్షిత్(12) హోలీ వేడుకల్లో పాల్గొని, స్నేహితులతో కలిసి భీంసరి వాగుకు స్నానానికి వెళ్లారు. ఈ క్రమంలో కాలు జారి లోతులోకి పడిపోవడంతో మునిగిపోయాడు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు దర్యాప్తులో ఉంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066